**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :** **తేది : 14 మే, 2021.**

ఆంధ్ర ప్రదేశ్ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న కరోనా పేషంట్లను ఉభయ రాష్ట్రాల సరిహద్దుల్లోనే తెలంగాణా పోలీసులు ఆపేయడం పట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈరోజు కర్నూలు సరిహద్దులోనే తెలంగాణా పోలీసులు నిరోధించడం వల్ల ఇద్దరు కరోనా వ్యాధిగ్రస్తులు దుర్మరణం పాలవడం పట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విచారం వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని బాధితులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా సకాలంలో హైదరాబాద్‌లోని ఆస్పత్రులకు చేరే విధంగా తెలంగాణా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

కరోనా కష్టకాలంలో రాష్ట్రాల సరిహద్దులు, రాజధాని వంటి వివాదాస్పద అంశాలతో ప్రజల మధ్య విద్వేషభావాలు రెచ్చగొట్టకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సామరస్యపూర్వకంగా సమస్య పరిష్కారానికి దోహదపడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రోగులకు దేశంలో ఎక్కడైనా వైద్యం అందించడం రాజ్యాంగపరమైన హక్కు. దాన్ని కాలరాచే అధికారం ఏ ప్రభుత్వానికే లేదు. హైదరాబాద్ ఆస్పత్రులలో ఒత్తిడి ఎక్కువగా ఉందనే పేరుతో ముందస్తు అనుమతులు కోరడం సమంజసం కాదు. వెంటనే ఇలాంటి ఆంక్షలను తొలగించి ఎవరైనా హైదరాబాద్‌లో వైద్యం పొందేవిధంగా చర్యలు తీసుకోవాలి. అదే విధమైన ఏర్పాటు ఇతర రాష్ట్రాల వారికి మన రాష్ట్రంలో కూడా కల్పించాలి.

**(వి. శ్రీనివాసరావు/మధు)**

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి